
కథ

నాయుడు ఏంటి? నాకు తెలీదు! మూడు దశాబ్దాల కాలంలో ఎన్నోసార్లు కలుసుకున్నాం. నాయుడు ఏమీ చెప్పలేదు!

పదవీ విరమణ చేసి విశాఖకు వచ్చేశాడు. నాయుడు మళ్లీ నాకు మరీ సన్నిహితుడైపోయాడు. ఎన్ని పనులున్నా వచ్చి కలుస్తున్నాడు. నిజాలు చెప్పేస్తున్నాడు. నన్ను ఆశ్చర్యంలో ముంచేస్తున్నాడు.

***




# సముద్రం చేసిన మనిషి

జయంతి పాపారావు

నేనూ, నాయుడూ కలిసి చదువుకున్నాం. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రెండేళ్లు కలిసి చదివాం. ఒకే గదిలో వున్నాం. చదువయ్యాక నేను ఉద్యోగం వేటలో వడ్డాను. నాయుడు ఏ వేటలో వడ్డాడో తెలీదు. ఆ తరువాత చాలాసార్లు కలుసుకున్నాం. ఏమీ చెప్పలేదు. నాకు ఉద్యోగం దొరికింది. విశాఖ విడిచి వెళ్లిపోతున్నాను. ఆరోజంతా నాయుడు నాతోనే వున్నాడు. ఎన్నో కబుర్లు చెప్పాడు. ఎన్నో చిరునవ్వుల జల్లులు కురిపించాడు. తన గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. నాకే కాదు, మా మిత్రుల్లో ఎవరికీ కూడా నాయుడు ఏమిటో తెలీదు! నేను విశాఖ విడిచి వెళ్లిపోయాను.

***

అయిదేళ్ల తరువాత విశాఖకు సెలవుమీద వచ్చాను. నాయుణ్ని కలుసుకున్నాను. ఆరోజంతా నాతోనే వున్నాడు. చురుగ్గా, ఉత్సాహంగా, సంతోషంగా కనిపించాడు. పెద్ద వ్యాపారస్తుడిలా కనిపించాడు. ఎన్నో కబుర్లు చెప్పాడు. చిరునవ్వులు కురిపించాడు. తన గురించి ఒక్కమాట కూడా చెప్పలేదు. కార్లలో వచ్చాడు. ఎక్కడెక్కడికి వెళ్లాలన్నా తీసుకువెళ్లాడు. తిరుగు ప్రయాణం రోజున రైల్వే స్టేషన్‌కి వచ్చేడు. నా సీట్లో పెట్టెలు సర్దాడు. రైలు దిగి నిలబడ్డాం. ఏవేవో కబుర్లు చెప్పుకున్నాం. రైలు కదిలే టైమవుతోంది.

'నీకు నామీద కోపంగా వుంది! నీ గురించి నువ్వు అన్నీ చెప్పేశావు. నా గురించి ఒక్కమాట కూడా నేను నీకు చెప్పలేదు. ఎందుకు చెప్పలేదు?! ఎందుకు చెప్పాలి?! నన్ను చూస్తున్నావు కదా? నేనేంటో తెలుసుకోలేవా?! నేనేంటో నీకు తెలీదా?!..."

రైలు కదిలిపోతోంది. కౌగలించుకున్నాం. కరచాలనం చేసుకున్నాం. రైలెక్కిపోయాను. రైలు పరుగెడుతోంది. అతడి చిరునవ్వులు నాతో ప్రయాణం చేస్తున్నాయి.

నాయుడు ఏం చేస్తున్నాడు? నాలో నేను ప్రశ్నించుకుంటున్నాను. ఆలోచిస్తున్నాను. ప్రయాణం చేస్తున్నాను. రైలు పరుగెడుతోంది. కాలం పరుగెడుతోంది. నేను దిగాల్సిన స్టేషన్ వచ్చేసింది. రైలు ఆగింది. దిగిపోయాను. కాలం ఆగదు. పరుగెడుతూనే వుంది. నాయుడు ఏం చేస్తున్నాడో తెలీదు! ఎందుకు చెప్పకుండా తన్ను తాను దాచుకుంటున్నాడో తెలీదు! ప్రశ్నలు ఆగవు! ఆలోచన్లు ఆగవు! జీవితంలో పరుగులు ఆగవు!

***

నాయుడు ఏం చేస్తుంటే నాకేంటి? ఎందుకో తెలీదు... ఎన్నేళ్లనుండో నాయుడి గురించి ఆలోచిస్తూ ఎంతో విలువైన కాలాన్నీ, జీవితాన్నీ, వృథా చేసుకుంటున్నాను! ఇదేంటి? బలహీనత! నా బలహీనతతో నాయుడు ఆడుకుంటున్నాడా?! అయితే నాయుడి గురించి ఆలోచించకుండా వుండలేకపోతున్నాను!

కొన్నేళ్లు గడిచిపోయాక సెలవుమీద విశాఖకు వచ్చాను . విశాఖ బాగా మారిపోయింది. ట్రావెల్ టిక్కెట్లు కోసం వెళ్లేను.

వాణిజ్య భవనాల సముదాయం... అయిదంతస్తుల భవనం... అద్దాల భవనం... అందాల భవనం... 'స్వేచ్ఛ మల్టీ సర్వీసెస్ అండ్ కన్సల్‌టెన్సీ సెంటరు... మేనేజింగ్ డైరెక్టర్: నిరుపమ... కంప్యూటర్ ట్రెయినింగ్ అండ్ సర్వీసెస్... ట్రావెల్స్... రెస్టుహోమ్స్... టూరిస్టు బస్ సర్వీసెస్... ఇంకా ఎన్నో ఎన్నో సేవలు... చిన్న చిన్న కేబిన్స్... ప్రతి కేబిన్‌లో అందమైన అమ్మాయి... అందమైన రిసెప్షనిస్టు... పెద్ద ఛాంబర్లో నిరుపమ... ఏ కేబిన్ దగ్గరకు వెళ్లినా చిరునవ్వుల చిరుజల్లుల ఆహ్వానం... ఎందరెందరో వస్తున్నారు... పోతున్నారు...

ట్రావెల్ టిక్కెట్లు కొన్నాను. రిసెప్షనిస్టు పిలిచింది. వెళ్లాను.

'.... మా స్వేచ్ఛ సర్వీసెస్ సెంటర్ మాత్రమే కాదు... స్వేచ్ఛ ఓ ఉద్యమం... నియమాలూ, నిబంధనలూ, ఆచారాలూ మూఢ విశ్వాసాలూ, భయాలూవంటి ఎన్నో సంకెళ్లలో మనిషి స్వేచ్ఛను పోగొట్టుకుంటున్నాడు! జీవితాన్ని వ్యర్థం చేసుకుంటున్నాడు! మాది ఉద్యమం! మా స్వేచ్ఛ మీకు ఏ స్వేచ్ఛ కావాలన్నా అందిస్తుంది! ఆహ్వానిస్తుంది....' ఆమె చిరునవ్వుని తళతళమెరిసే మంచు బిందువుల్లా కురిసింది. ఆమె వెన్నెల వానలా వుంది.

నిరుపమ ఛాంబర్లోంచి హాల్లోకి వచ్చి అటూ ఇటూ చూస్తోంది. ఆమె పన్నీటి జల్లులా వుంది. గుండ్రని బుగ్గలు చూస్తుంటే, గులాబీలు

## పెళ్లంటే కెరీర్ అంతమా?

అని ప్రశ్నిస్తున్నది సోనాలీ బెంద్రే. పెళ్లయి ఐదు నెలలైనా, నెలకో మూడు వారాల పాటైనా ఇంట్లో వుండే అవకాశం లభించలేదు సోనాలికి. హంపి, హైదరాబాదు, ముంబయిల మధ్య బిజీగా తిరుగుతున్నది. అమోల్ పాలేకర్ చిత్రం 'అనాహత్'లోనూ, మరో తెలుగు చిత్రంలోనూ చేస్తున్నది. "పెళ్లయితే కెరీర్‌కు గుడ్ బై చెప్పాలనటం సబబు కాదు. మాధురి, జూహీ, కాజోల్ వంటి నటీమణులు పెళ్లయినా నటించారు కదా! శర్మిలాటాగోర్‌నే తీసుకోండి. పెళ్లయి, తల్లి అయాకే ఆమె చిత్రాలు సూపర్ హిట్లయ్యాయి. ఆమె జీవితం అందరికీ పాఠం. జనం కూడా నేను చేస్తున్న చిత్రాల్లో నా పని చూస్తారు కానీ, నేను మా వంటింట్లో చపాతీలు చేస్తున్నానో, లేదో చూస్తారా?!" అంటూంది. అవునా?



వూస్తున్నట్లుంది. ఆమె చిరునవ్వు వెన్నెల వానలా వుంది. ఆమె లావుగా, బలంగా వున్నా ఎత్తుగా కూడా వుండడంవల్ల సన్నంగా శృంగార కవితలా కనిపిస్తోంది.

ఆమెలోకి చూస్తూ నేను బయటకు వచ్చేశాను. విశాఖ వచ్చిన్నాటినుండి నాయుడి కోసం ప్రయత్నిస్తున్నాను. ఎన్నో ఫోన్ కాల్స్ చేసాను. ఎందర్నో అడిగేను. ఎవరూ ఏమీ స్పష్టంగా చెప్పలేకపోయారు. ఇంట్లో స్వయంగా కనుక్కుందామని నాయుడి ఇంటికి వెళ్లేను. రింగ్ ఇచ్చాను. ఎవరో ఒకామె బయటకు వచ్చింది. ఆమె ఎవరో నాకు తెలీదు. నాయుడి గురించి అడిగాను.

'తెలీదండీ... ఎక్కడికి వెళ్లారో తెలీదు... ఎప్పుడొస్తారో తెలీదు... ఏ వనిమీద వెళ్లారో తెలీదు... ఏం చేస్తున్నారో తెలీదు...' అని ఆమెచెప్పి మౌనంగా నిలబడిపోయింది. ఇంట్లోకి రమ్మనమని కూడా చెప్పలేదు.

ఆమె నిరాశలో చీకటి చీకటిగా కనిపిస్తోంది. ఆమె కళ్లల్లోని తడి చీకటిగా చీకటిలా నిరాశలా ఏదో చెప్తున్నట్లుంది. ఆమె నాయుడి భార్య అయివుంటుందని అనుకున్నాను. నాయుణ్ని కలుసుకోలేకపోయినందుకు నిరాశగా వెళ్లిపోయాను.

సెలవైపోయింది. నాయుణ్ని కలుసుకోలేకపోయాను. విశాఖ విడిచి వెళ్లిపోయాను.

ఆ తరువాత ఎన్నోసార్లు వచ్చాను. వెళ్లేను. నాయుణ్ని ఎన్నోసార్లు కలుసుకున్నాను. నాయుడు ఎన్నో కబుర్లు చెప్పాడు. ఎన్నో చిరునవ్వుల జల్లులు కురిపించాడు. అయితే అతడు తన గురించి ఒక్కమాట కూడా చెపలేదు. నన్ను నిరాశలోనే నడిపిస్తున్నాడు. నేను నాయుడి గురించి ఆలోచిస్తూ విలువైన కాలాన్నీ, జీవితాన్నీ, వృథా చేసుకుంటున్నాను. నాయుడి గురించి ఆలోచించకుండా వుండలేకపోతున్నాను.

**ఎంబ్రాయిడరీ ఎల్లలు దాటింది!**

మన దేశంలోని కుట్లూ, అల్లికలంటే మనకు చిన్న చూపే కానీ, విదేశాల్లో మాత్రం వీటికి విపరీతమైన గిరాకీ వుంది. ఈ ఫోటోలో వున్న అమ్మాయిని చూడండి. ఎంబ్రాయిడరీ చేసిన దుస్తులను ఎలా వేసుకోవాలో తెలియక ఎలా పడితే అలా శరీరానికి చుట్టుకుంది. అయినా మోడర్న్ యువతి కదా. ఏది ఎలా వేసుకుంటే అదే ఫాషన్. అందరూ అనుసరిస్తారు. విదేశాల్లో మన కన్నా ఫాషన్ల పిచ్చెక్కువ!

***

కాలం ఎన్నో వనులు చేయిస్తూ వుంటుంది. నాచేత వదవీ విరమణ చేయించేసింది. విశాఖకు తీసుకు వచ్చేసింది. నెత్తిమీద బరువూ, గుండెల్లో దిగులూ, దింపేసుకున్నట్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నాను.

నాయుడు మా ఇంటికి వచ్చాడు. ప్రేమతో కౌగలించుకున్నాడు. ప్రేమ తడి, అతడి కంటి తడిలో గుండె తడిలా కనిపిస్తోంది.

ఏవేవో కబుర్లు... చిన్న విరామం... నిశ్శబ్దం... ఒకరిలోకి మరొకరి చూపులు... మాట్లాడుకుంటున్న మలయ మారుతపు మెరుపుచూపులు...

నాయుడి మొహంలో హఠాత్తుగా ఏదో మార్పు కనిపిస్తోంది... చీకటిని చీల్చేస్తూ చిరువెన్నెల చిరునవ్వులు... కళ్లల్లో కెరటం... గుండెల్లో సముద్రం... అనూహ్యంగా ఆశ్చర్యంగా కనిపిస్తున్నాడు.. ప్రేమతో పసిపిల్లలా కనిపిస్తున్నాడు... క్రూరంగా వేటలా కనిపిస్తున్నాడు... స్నేహంలా మలయ మారుతంలా చల్లగా కనిపిస్తున్నాడు...

'... నువ్వు ఉద్యోగం వేటలో వడ్డావు. నేను ఏం చేయాలో తేల్చుకోలేకపోయాను. సముద్రతీరాన ఇసుకలో రోజూ సాయంత్రం కూర్చుంటూ వుండేవాణ్ని. ఏం చేయాలో చెప్పమని ఎగిరే ప్రతికెరటాన్నీ అడుగుతూ వుండేవాణ్ని. ప్రతి కెరటం నాకో సందేశాన్ని



ఇస్తూ వుండేది.... ఎగురు ... అదే జీవితం... అది నీ చేతుల్లో వుంది... ఎగురు... ఆ సందేశం నాలో ఎగరడం ప్రారంభించింది....

జీవితం కెరటం కాదు! కర్తవ్యం! రోజూ ఒకాయన వస్తూ వుండేవాడు. నారు దగ్గర్లో కూర్చుంటూ వుండేవారు. పరిచయం చేసుకున్నాను. పరిచయం కెరటంలా ఎగురుతోంది.

అతడు పెద్ద వ్యాపారస్తుడు. భార్యా కొడుకులూ కోడళ్లూ కూతుళ్లూ అల్లుళ్లూ మనవలూ మనవరాళ్లూ అందరూ వున్నారు. ఏ లోటూ కాదు. బాగా వున్నవాడు. ప్రముఖులతో పరిచయాలున్నవాడు. గౌరవంగా మర్యాదగా బతుకుతున్నట్లు కనిపిస్తాడు.

.... మనిషి ఏదో వేటాడుతూ జీవిస్తాడు. అన్నీ వున్నవాడు కూడా మరేదో లేనిదాని కోసం వేటాడుతూ జీవిస్తాడు. మరి మనిషి జీవితం ఏమిటి? ఏదో లేనిదాని కోసం వేట! అతడు కూడా ఏదో వేటలో వున్నట్లు కనిపిస్తున్నాడు...

జీవితం కళ కాదు. జీవించడం మాత్రం కళే. ఆ సత్యాన్ని సముద్ర కెరటంనుండి నేర్చుకున్నాను. సముద్రతీరాన పరిచయమైన వృద్ధకెరటం నుంచి నేర్చుకున్నాను. ఆమెనుంచి నేర్చుకున్నాను. ఆమె ఎవరో చెప్తాను. నిజాలు చెప్పే నీకు, నిజాలు చెప్పాలని నిశ్చయించుకున్నాను. ఎవరికీ చెప్పని నిజాలు నీకు చెప్పేస్తున్నాను.

కొద్దిసేపు విరామం... నిశ్శబ్దం... చల్లని పానీయాలు... నా భార్యా, నాయుడూ కబుర్లు ... నవ్వులు... వెన్నెల చిరుజల్లులు...

'ఆమె ఎవరో నువు నాకు చెప్పక్కర్లేదు. చూశాను. ఆమె చీకటి! ఆమె నిరాశ!...' నేను మనసులో మండిపోతున్నాను.

నాయుడు మళ్లీ వెన్నెల వాన కురుస్తున్నాడు. '... ఓ రాత్రి రైల్వే స్టేషన్‌కి వెళ్లాను. ఓ మిత్రుణ్ని కలుసుకోడానికి వెళ్లాను. రైలు వచ్చి వెళ్లిపోయింది. నా మిత్రుడు కనబడలేదు. అటూ ఇటూ తిరుగుతూన్నాను.

ఓ యువతి నా వేపు పరిశీలనగా చూస్తోంది. నేను ఆమె దగ్గరకు వెళ్లేను. ఆమె నా దగ్గరకు వచ్చింది.

వెన్నెలకి కోపం వచ్చి గుండె మండితే, సూర్యుడిలా మండుతుందో, లేదో, తెలీదు కానీ ఆమె అలా మండిపోతున్నట్లు ఆమె కళ్లల్లో మండే

సహాం ర్యడం కనిపిస్తున్నాడం. కత్తిలాంటి కసి మంటలాంటి పగ కెరటంలాంటి క్రోధం ఆమెలో కనిపిస్తోంది.

‘‘ఎవరికోసం చూస్తున్నారు?!...”

“మీ కోసమే.....”

‘‘సురేష్ వస్తానన్నాడు. రాలేదు! సురేషు మీకు....?!”

“వాడెవడో నాకు తెలీదు...”

“మీరు.....”

‘‘అన్యాయవానికి బలైపోకుండా తప్పించుకొని వచ్చేశాను.”

“నేను... నేను... ఎవరో మీకు తెలుసా?...”

“తెలీదు... తెలీదు... మీతో వస్తాను. వదండి... భయపడుతున్నారా?...”

నాకు కెరటం గుర్తుకొచ్చింది. కెరటం ఇచ్చిన సందేశం గుర్తుకొచ్చింది. ఆమెను నాతో తీసుకెళ్లాను. ఆమె నాతో వుంటోంది.

ఆమె పేర తల్లిదండ్రులు పది ఎకరాల భూమీ, ఓ ఇల్లూ రాసి ఇచ్చాకే.. రిజిస్ట్రేషన్ కూడా చేయించి ఇచ్చాకే పెళ్లికొడుకు పెళ్లికి ఒప్పుకున్నాడట. అయిదు లక్షల నగదు ఇచ్చాకే అతడి తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకున్నారట. ఆ తరువాత పెళ్లిమాట మర్చిపోయినట్లున్నారట. ఆ తరువాత తెలిందేమిటంటే ఆ ఆస్తి అతడి పేర రాసి ఇచ్చాకే పెళ్లి చేసుకుంటానన్నాడట. వెధవపెళ్లి వద్దనీ, వెధవతో పెళ్లి వద్దని తప్పించుకొని ఎవరికీ చెప్పకుండా వచ్చేసిందట. ఆ క్షణంలో అటువంటి సందర్భంలో నేను తప్ప ఆమెకు ఎవరూ, ఏ దిక్కూ కనిపించలేదుట. నాతో ధైర్యంగా వచ్చేసింది. ఆమె పేరు నిరుపమ.”

నాయుడు ఇంకా ఏదో చెప్పబోతున్నాడు. వరుసగా ఫోన్ కాల్స్ వచ్చేస్తున్నాయి. గబ గబా వెళ్లిపోయాడు.

***

నేను నాయుడి గురించి ఆలోచనలో పడ్డాను. నాయుడి భార్య చీకటిలా, నిరాశలా, కన్నీటి వరదలా నా కళ్లముందు కనిపిస్తోంది. ఆమె ఏ దోపిడీనుండి, ఏ ద్రోహం నుండి తనను తాను కాపాడుకోడానికి తప్పించుకొని వచ్చేసిందో, అదే దోపిడిని, ద్రోహాన్ని నాయుడు కూడా చేసేసి వుంటాడులే. ఆమె ఆస్తిని కాజేసి ఆమె జీవితాన్ని కన్నీటివరదలా చేసేసి వుంటాడని వూహించుకుంటున్నాను.

అంతలో నాయుడు చిరునవ్వుల జల్లులా వచ్చి నా పక్కన కూర్చున్నాడు. నాలోని నిశ్శబ్దాన్ని భరించలేక చెప్పడం ప్రారంభించాడు.

“తుది శ్వాసవరకూ మనిషి తన బలహీనతల్లో జీవిస్తూ వుంటాడు. ఏదో వేటాడుతూ జీవిస్తాడు. మా వృద్ధకెరటంనుండి ఆ సత్యాన్ని గుర్తించాను. అతడు ఓ యువతిని తనముందు నగ్నంగా పలు భంగిమల్లో నిలబెడుతూ, ఆమెలోకి లోతుగా చూస్తూ, చూపులతో వేటాడుతూ, సుఖంగా శాంతిగా తన్మయత్వంతో ఆరోగ్యంగా జీవిస్తున్నాడు. భక్తీ వైరాగ్యం ధ్యానం లైంగిక నగ్నత్వం లైంగిక సుఖం వంటి ఎన్నో జీవనాంశాలు తన్మయ్వాలే అనీ, మానవ బలహీనతలూ తన్మయత్వాలూ మంచి వ్యాపార పదార్థాలు కాగలవని గుర్తించాను.

వాటిని వ్యాపార పదార్థాలుగా చేస్తూ వ్యాపారంలో అడుగుపెట్టాం. ‘స్వేచ్ఛ’ ఉద్యమాన్ని ప్రారంభించాం. ‘జీవన కళ’ ఉద్యమాన్ని ప్రారంభించాం. వ్యాపారంలో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నాం. కోట్లు సంపాదిస్తున్నాం.

“స్వేచ్ఛ” మల్టీ సర్వీసెస్ అండ్ కన్సల్‌టెన్సీ సెంటరు మాదే. నిరుపమ నా జీవిత భాగస్వామి ఆ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్! నేను ప్రెసిడెంటుని. మా వృద్ధ కెరటం గౌరవ ప్రెసిడెంట్!... ఎవరికీ చెప్పని నిజాలన్నీ నీకు చెప్పేశాను...’

“ఓసారి మీ ఇంటికి వచ్చాను. ఆమె ఎవరు?!...”

“వనిమనిషి....”

“ఇన్నేళ్లుగా ఇదంతా ఎందుకు దాచేవ్?...” ఎందుకు చెప్పలేదు.

“నీ స్నేహాన్ని వదులుకోలేక!...”

“ఇప్పుడు ఎందుకు చెప్పేవ్?....”

“నీమీద జాలిపడి! నిన్నింకా హింసించడం ఇష్టం లేక!...”

ఆ మాటలు చెప్పి నాయుడు తొందర పనిమీద తొందర తొందరగా వెళ్లిపోయాడు.

మా స్నేహం అంతరించిపోయింది. సర్వ సమాన సహజీవనం, సంస్కృతి మాత్రమే శాంతినిస్తుంది.

***

ప్రజా శత్రువు ఎవడైనా నాకు మిత్రుడు కాజాలడని నాయుడికి బాగా తెలుసు.

■



## డిఎన్ఏ అంటే ఏమిటి?

అప్పుడప్పుడూ డిఎన్ఏ టెస్ట్ గురించి వింటుంటాం. ఫుట్ బాల్ రంగంలోని ప్రసిద్ధక్రీడాకారుడు పేలే కుమారుడు. డిఎన్ఏ టెస్ట్ చేయించుకుని తాను పేలే వారసుడని నిరూపించుకుంటే. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో తనకున్న సంబంధాలను నిరూపించుకోవటానికి. మోనికాలేవెన్స్కీ, డిఎన్ఏ పరీక్ష చేయించుకుందట.

డిఎన్ఏ అంటే డీ ఆక్సీ రైబోన్యూక్లిక్ ఆసిడ్. ఇది కేవలం ఒక రసాయనికపదార్థమే కాక జీవనాధారం కూడా. ఇది అందరి శరీరాల్లోనూ వుంటుంది. మానవులంతా ఒక విధంగానే కనిపించినా. ఈ డిఎన్ఏ వల్లనే తేడాలూ, సుగుణాలూ తెలుస్తాయి. మన శరీరాల్లో వుండే జీన్స్ సంఖ్య లక్ష. ఇవన్నీ డిఎన్ఏ వల్లే ఏర్పడతాయి. వీటి వల్లే సంతానానికి తల్లిదండ్రుల గుణావగుణాలూ, పోలికలూ వారసత్వంగా వస్తుంటాయి.

1985లో విజ్ఞానరంగంలో ఓ కొత్త టెక్నిక్కు వికసించింది. దీన్ని ‘పోలీమరేజ్ చెయిన్ రియాక్షన్’ అంటారు-పిఎస్ఆర్. దీనితో జెనెటిక్స్ రంగంలో ఓ సంచలనం కలిగింది. దీనితో ఎవరి శరీరభాగాలనైనా తీసుకుని వాటికి నకళ్లు తయారుచేయవచ్చు బట్టల మీద పడిన రక్తం. సెమెన్. ఉమ్మి వంటి వాటిని పరిశీలించి అవి ఎవరి తాలూకువో కచ్చితంగా చెప్పొచ్చు జీవించిన లేదా మరణించిన వ్యక్తుల మాంసపుముక్కను తీసుకుని వ్యక్తిని గుర్తించొచ్చు